
# నిరపాయమైన రొమ్ము ఆరోగ్య సమస్యలు- చనుమొనలకు సంబంధించిన సమస్యలు


పాయల్( పేరు మార్చబడింది), 45 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ,ఆమెకు ఎడమ చనుమొన నుంచి పదేపదే డిశ్చార్జ్ అవుతోంది, అలానే 6 నెలల నుంచి చనుమొన చుట్టూ సంక్రామ్యత ఉంది.

రొమ్ము




సౌజన్యం: బ్రెస్ట్ క్యాన్సర్ కేర్, యుకె

చనుమొన




సౌజన్యం: బ్రెస్ట్ క్యాన్సర్ కేర్, యుకె

## ఎక్టాసియా నాళం అంటే ఏమిటి?

రొమ్ములు పాలను ఉత్పత్తి చేసే చిన్న ఖండికలు మరియు నాళాలు( చనుమొనలకు పాలను తీసుకెళ్లే నాళాలు) ద్వారా ఏర్పడుతుంది, దీనిని ఆవరించి, కొవ్వు నాళాలు మరియు సహాయక కణజాలాలుంటాయి. మహిళ మోనోపాజ్‌కు చేరుకున్నప్పుడు లేదా స్తనాలు వచ్చే వయస్సుకు చేరుకున్నప్పుడు చనుమొనలకు వెనక ఉండే నాళాలు చిన్నవి కావడం లేదా పెద్దవి కావడం జరుగుతుంది. దీనిని డక్ట్ ఎక్టాసియాఅని అంటారు.

ఇది సాధారణ రొమ్ము మార్పు మరియు దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు విస్తృతమైన నాళాలు మరియు వాటి యొక్క లైనింగ్ నుంచి స్రావాలు వెలువడవచ్చు, ఇది చిరాకును కలిగిస్తుంది. ఇది సాధారణమైనప్పటికీ కూడా లైనింగ్ అల్సరేటివ్‌గా మరియు నొప్పిగా మారే సంభావ్యత ఉంది?

## డక్ట్ ఎక్టాసియా ఎలా నిర్ధారించచ్చు?

ఒక స్పెషలిస్టు కన్సల్టేషన్ అవసరం మరియు మూడు విభిన్న టెస్టులు చేయించుకోవడం ముఖ్య, దీనిని తరచుగా ట్రిపుల్ అసెస్‌మెంట్ అని అంటారు, దీని ద్వారా రోగనిర్ధారణ కచ్చితంగా చేయవచ్చు. ఈ పరీక్షలలో క్లీనికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రామ్( రొమ్ము ఎక్స్-రే) మరియు అల్ట్రా సౌండ్(ఇది హై-ఫ్రీక్వెన్సీ ధ్వని తరంగాలను ఉపయోగించి రొమ్ము యొక్క చిత్రాలను సృష్టిస్తుంది).

చనుమొనల నుంచి ఏదైనా డిశ్చార్జ్ అవుతున్నట్లయితే, రోగనిర్ధారణను ధృవీకరించడంలో సహాయపడటం కొరకు దీనిని కూడా పరీక్షించాలి, మరిముఖ్యంగా, రక్తపు మరకలు.

డక్ట్ ఎక్టాసియా ఎలా నిర్వహించాలి?


ఒకవేళ ఇది వయస్సు పెరగడంతోపాటుగా వచ్చేది అయితే చాలా సందర్భాల్లో, చికిత్స అవసరం లేదు, దానంతట అదే సర్దుకు పోతుంది. అయితే, ఏవైనా కొత్త రోగలక్షణాలున్నాయా అని నిర్ధారించడం కొరకు స్పెషలిస్టును సంప్రదించడం ముఖ్యం. అయితే, చనుమొనల నుంచి డిశ్చార్జ్ నిరంతరం అవుతున్నట్లయితే, ప్రభావిత నాళం లేదా నాళాలను తొలగించడం కొరకు శస్త్రచికిత్స చేయాల్సి రావొచ్చు. సాధారణ అనిస్తీషియా కింద శస్త్రచికిత్స చేస్తారు మరియు ఒక రోజు లేదా రాత్రి రోగి ఆసుపత్రిలో ఉంటాడు.

పెరిడక్టల్ మాస్టిటిస్ అంటే ఏమిటి?

పెరిడక్టల్ మాస్టిటిస్ అనేది క్యాన్సర్ కాని రొమ్ము పరిస్థితి. కొన్నిసార్లు చనుమొనల కింద ఉండే డక్ట్‌లు వాయడం మరియు సంక్రామ్యత సోకడం జరుగుతుంది. దీనిని పెరిడక్టల్ మాస్టిటిస్ అని అంటారు. ఇది అన్ని వయస్సుల వారికి సోకవచ్చు, అయితే యువతుల్లో ఎక్కువగా ఉంటుంది. మహిళల్లో ఇది అత్యంత సర్వసాధారణమైనప్పటికీ, పురుషులకు కూడా పెరిడక్టల్ మాస్టిటిస్ రావొచ్చు,న అయితే ఇది చాలా అరుదైన పరిస్థితి.

పెరిడక్టల్ మాస్టిటిస్ వల్ల రొమ్ములు సున్నితంగా తాకినప్పుడు వేడిగా ఉంటాయి మరియు చర్మం ఎర్రబారినట్లుగా అనిపిస్తుంది. డక్ట్ ఎక్టాసియా వల్ల కూడా చనుమొనల నుంచి డిశ్చార్జ్ అవుతుంది ఇది సాధారణంగా చిక్కగా ఉంటుంది, అయితే ఇది నీటిలా కూడా ఉండవచ్చు.

కొన్నిసార్లు చనుమొనల వెనక ఒక గడ్డలాంటిది ఉన్నట్లుగా అనుభూతి చెందవచ్చు,లేదా చనుమొనల ఉండే కణజాలం మచ్చలు మారవచ్చు. చనుమొనలు లోపలికి లాగబడతాయి అందువల్ల ఇది తిరగబడినట్లు అవుతుంది. అరుదుగా ఒక గడ్డ( చీము చేరినది) లేదా ఫిస్ట్యూలా( డక్ట్ మరియుచర్మం మధ్య ఒక మార్గం ఏర్పడటం) అభివృద్ధి చెందవచ్చు. పొగతాగేవారికి ఎక్కువ పెరిడక్టస్ మాస్టోసిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, ఎందుకంటే సిగిరెట్ పొగలో ఉండే పదార్ధాలు చనుమొనల వెనక ఉండే డక్ట్‌లను నాశనం చేస్తాయి. పొగతాగడం అనేది చికిత్స తరువాత నయం చేసే ప్రక్రియ నెమ్మదించేట్లుగా చేస్తుంది.




డక్ట్ ఎక్టాసియా ఎలా నిర్ధారించచ్చు?

ఆసుపత్రిలో రొమ్ము పరీక్ష మరియు రొమ్ము అల్ట్రాసౌండ్ అవసరం అవుతాయి. రొమ్ములు చాలా సున్నితంగా ఉంటాయి కనుక, మామ్మోగ్రామ్ అసౌకర్యాన్ని కలిగిస్తుంది మరియు సంక్రామ్యతను పరిష్కరించేంత వరకు దీనిని చేపట్టరాదు. చనుమొనల నుంచి ఏదైనా డిశ్చార్జ్ అవుతున్నట్లయితే, రోగనిర్ధారణను ధృవీకరించడంలో సహాయపడటం కొరకు దీనిని కూడా పరీక్షించాలి, మరిముఖ్యంగా, రక్తపు మరకలు.

పెరిడక్టల్ ఎక్టాసియాకు ఎటువంటి చికిత్స అందించాలి?

చాలాసార్లు, సంక్రామ్యతను పరిష్కరించడానికి యాంటీ బయోటిక్స్ సహాయపడతాయి. నొప్పి ఉపశమనం కొరకు పారాసిట్మాల్ సిఫారసు చేయబడుతుంది. ఒకవేళ గడ్డ ఏర్పడితే తొలి చికిత్స ఎంపిక కింద్ధ చీమును అల్ట్రాసౌండ్ గైడెడ్ ద్వారా తొలగిస్తారు. మొత్తం చీము తొలగించేంత వరకు దీనిని మళ్లీ మళ్లీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ రిపీటెడ్ యాస్పిరేసన్ సహాయపడనట్లయితే, సాధారణ అనిస్తీషియా కింద చీమును బయటకు తీయడం కొరకు చర్మానికి గాటు చేస్తారు.

ఒకవేళ పెరిడక్టల్ మాస్టిసిస్ మళ్లీ వచ్చినట్లయితే, ప్రభావిత నాళం లేదా నాళాలను తొలగించడం కొరకు శస్త్రచికిత్స చేయాల్సి రావొచ్చు. పెరిడాక్టల్ మాస్టిటిస్ మళ్లీ మళ్లీ రావడం జరిగితే ప్రభావిత డక్ట్ లేదా డక్ట్‌లు(మైక్రోడోకీమోటమీ అని పిలవబడుతుంది) లేదా అన్ని ప్రధాన డక్ట్‌లను తొలగించడం( మొత్త డక్ట్ తొలగించడం అంటారు)ను నిర్వహిస్తారు. సాధారణ అనిస్తీషియా కింద ఆపరేషన్ చేయబడుతుంది.



ఎడమ రొమ్ము యొక్క కణితి

---

సౌజన్యం: కిమ్స్- ఉషాలక్ష్మీ సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్, హైదరాబాద్

**www.breastcancerindia.org**

---